# రాజకీయ కుట్రలతో వైసీపీ నేతలపై కూటమి ప్రభుత్వం కేసులు

- ఎంపీ మిథున్ రెడ్డిపై కుట్రపూరిత అరెస్టు అక్రమం
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**విశాలాంధ్ర-రాయచోటి:** రాజకీయ కుట్రలతో పెడుతున్న కేసులు ప్రజాస్వామ్య విలువలకు ముప్పు అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణం వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాజకీయ పరమైన రాజకీయప్రభావం వల్ల కేసులు పెట్టడం చాలా ఎక్కువ అయ్యాయన్నారు. ఒక వ్యక్తిని పదేపదే కుట్ర పూరితంగా బ్యాడ్ చేసినటువంటి ప్రయత్నంలో భాగంగా ఎక్కువ రాజకీయ ప్రభావ కేసులు ఈ రాష్ట్రంలో గత 14 నెలల నుంచి నమోదు అయ్యాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ వాళ్లకు నచ్చని వాళ్లపైన పథకం ప్రకారం కేసులు పెట్టుకుంటూ వస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈరోజు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి పైన చేసినటువంటి కుట్రలు ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఎన్నికలు అయిన మరుసటి రోజు నుంచే పదేపదే వేటాడుతున్నట్టుగా రాజకీయపరమైన టువంటి కేసులు పైన, ఏ కేసు నిర్ధారణ కాకుండానే, ఆధారాలు విచారణ లేకుండానే నిందలు వేయడం, పలు రకాలుగా శీర్షికలు రాయడం, వ్యక్తిగతంగా హింసిస్తున్నారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ని వ్యక్తిగతంగా టార్గెట్ చేశారన్నారు. లిక్కర్ కేసులో ఎటువంటి సంబంధం లేని కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డిలను పన్నాగం ప్రకారం కేసులో ఇరికించి భయాందోళనలకు గురి చేశారన్నారు.ప్రజలలో వైఎస్ఆర్సిపిని ఖ్యాతిని దెబ్బతీయడం కోసం కుట్రపూరిత వ్యవహరిస్తూ వచ్చి ఈరోజు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి వరకు వచ్చిందన్నారు. ఈ కుట్రలకు తను భయపడే వ్యక్తికాదని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బా రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విశాలాంధ్ర

## వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 20 జులై, 2025 8 పేజీలు

# ప్లాస్టిక్ కాలుష్యంతో భూగర్భ జలాలకు ప్రమాదం : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**విశాలాంధ్ర-రాయచోటి:** ప్లాస్టిక్ కాలుష్యం వల్ల భూగర్భ జలాలకు ప్రమాదం ఏర్పడుతోందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా కాటన్ జౌళి బ్యాగులను ప్రజలందరూ వినియోగించాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి పట్టణంలోని మునిసిపాలిటీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తాంతంతో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా జూలై నెల మూడో శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే థీమ్తో అన్నమయ్య

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. అనంతరం రాయచోటి పుర పాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం

2

# కడపలో వైసీపీ 50కి 50 కార్పొరేటర్ స్థానాలు మావే

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప నగరంలో వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 50 కి 50 స్థానాలు మావే అని వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా , కడప నగర మేయర్ కే. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. శనివారం కడప నగరంలోని ఈస్ట్ జోన్ విస్తృత స్థాయి సమావేశం, "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని ఐఎంఏ హాల్, మున్సిపల్ గ్రౌండ్ సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కడప నగర ఈస్ట్ జోన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు మాట్లాడుతూ కడప శాసన సభ్యురాలు, ఆమె భర్త శ్రీనివాసులు రెడ్డి. వారు మాటలకే పరిమితమై, అభివృద్ధి పనులు మాత్రం శూన్యం, చేశారని ధ్వజమెత్తారు. బుగ్గవంక జంగిల్ క్లియరెన్స్‌లో జరిగిన అవినీతిని వైసీపీ ప్రభుత్వం వచ్చాక వెలికితీసేందుకు తాము కట్టుబడినట్లు తెలిపారు.అలాగే, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలనే మళ్లీ తేదీలు మార్చి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన పనులకు ప్రస్తుతం రిబ్బన్ కటింగ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. కడపలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, అవినీతి, మట్టి మాఫియా, ప్రజల మీద దౌర్జన్యాలు కడప నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. "కడప శాసన

2

# చివరి ఆయకట్టు వరకు నిరందిస్తాం

## కేసీ డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ రెడ్యం రవీంద్రారెడ్డి

**విశాలాంధ్ర - ఖాజీపేట :** కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నిరందిస్తామని కేసీ డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ రెడ్యం రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మైదుకూరు వద్ద నుంచి కొండపేట కాలువకు నీరు వదిలిన కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ రెడ్యం రవీంద్రారెడ్డి, వైస్ చైర్మన్ నంద్యాల సుబ్బయ్యలు ఖాజీపేటలో విలేకరులతో మాట్లాడుతూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా సోమవారం రాజోలు ఆనకట్ట నుంచి కేసీ

2

# వంట పాత్రలు మారుతున్న వేళ...

- -రాగి, మట్టి పాత్రల వినియోగం వైపే మొగ్గు
- -ఆరోగ్యం దృష్ట్యా పాతతరం వైపు చూపు
- -మంచిదే అంటున్న నిపుణులు

**విశాలాంధ్ర-సింహాద్రిపురం:** కారణాలు ఎన్నో రోగాలు చుట్టూ ముట్టుతున్నాయి. భయంకర రోగాలు ప్రాణాలు తీస్తున్నాయి. ఆధునిక నాగరికత పేరుతో వెళ్తున్న ఆరోగ్యాన్ని విస్మరించిన సగటు మనిషి ఇప్పుడిప్పుడే మేలుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆహారపు అలవాట్లను మార్చుకుంటూ మెనూలో చిరుధాన్యాలను చేర్చుకుంటూ అదే క్రమంలో వంటి పాత్రలు మార్చేస్తున్నారు. మోడ్రన్ ఒంటిలలో సమస్తం ప్లాస్టిక్ మయమే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుండంతో నిపుణుల సూచనల మేరకు మట్టి రాగి పాత్రల వినియోగాన్ని పెంచుతున్నారు. వినియోగదారుల అభివృద్ధికి అనుగుణంగా కొందరు వ్యాపారులు పలు డిజైన్లలో మార్కెట్లోకి అందుబాటులోకి తెస్తున్నారు రాగి పాత్రలు మట్టి పాత్రలు ఆరోగ్యానికి మేలు అంటూ ప్రజలు జై కొడుతున్నారు. ఏ ఇంటిని చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు ప్రతి గృహంలో ఉపయోగించే వస్తువుల్లో 50 శాతం ప్లాస్టిక్ మరో 50 శాతం స్టీల్, అల్యూ మినియం సామాగ్రి కనిపిస్తుంది. నీళ్లు తాగే బాటిల్ దగ్గర నుంచి ఆహార పదార్థాలు వడ్డించే సైతం ప్లాస్టిక్ వస్తువులను ప్లాస్టిక్ బాటిల్‌లో తదితర వస్తువుల వాడకం ఊపందుకుంది. ఇదే ఇదే ఇదే క్రమంలో ఎలక్ట్రానిక్ కుక్కర్, ఫ్రిజ్జులు, మైక్రో ఓవెన్, రోస్టర్ లు, మిక్సీలు సౌకర్యంగా ఉంటాయని అన్నింటిని ఇంట్లోకి చేటర్చిటశారు. ఈ నేపథ్యంలో ప్రాచీన కాలం నుంచి అనాదిగా రాగి, మట్టి పాత్రలను పూర్తిగా విస్మరించారు. ఆహారం రుచిగా ఉండటం లేదని రోగాలు చుట్టుముడుతున్నాయని. భయపడి పాత పాత్రల వైపు దృష్టి సారిస్తున్నారు. పూర్వ కాలంనాటి రాగి బిందె ,రాగి చెంబు, రాగి గ్లాసు, రాగి ప్లేటు, మట్టి కుండలు, మట్టి పాత్రలను ఒక్కొకటి తెచ్చుకుంటున్నారు. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటూ పాత పాత్రల్లో వాడకం మొదలు పెడుతున్నారు. రెండు మూడేళ్లుగా వాటి వినియోగం క్రమంగా పెరుగుతుంది. రాగి పాత్రల వినియోగం పెరుగుతున్న క్రమంలో కొన్ని వ్యాపార సంస్థలు కూడా రాగి పాత్రలను మార్కెట్లోకి తెచ్చాయి. అలాగే ఇటీవల ఓ సంస్థ తీరుపై వాటర్ ఫిల్టర్ల రాగి పాత్రలను చేర్చింది. అలాగే స్పెషల్ వంటకాల తయారీకి మట్టిపాత్రలను ఉపయోగిస్తున్నారు పెరుగును చిన్న చిన్న పాత్రలో తోడు చేసుకుంటున్నారు. చాలామంది ఫ్రిజ్లో నీరు కాకుండా కుండలో నీటిని తాగేందుకు మొగ్గుచూపుతున్నారు. ఇలా క్రమంగా రాగి, మట్టి పాత్రలను వంటగదిలోకి చేర్చు తున్నారు.

**రాగి వస్తువులతో ఉపయోగాలు:**

రాగి బిందె లో 8గంటలు నిల్వ ఉంచిన నీటిని తాగితే వాతం, పిత్తాశయ సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయి. జీర్ణశక్తి పెరిగి శరీరంలోని కొవ్వు శాతం తగ్గిపోతుంది. పడగడపున రాగి గ్లాసులోని నీటిని తాగితే గుండె సంబంధిత రోగాలు దూరమవుతాయి. బీపి కంట్రోల్ అవుతుంది. చర్మంలోని ముడతలు తగ్గి వృద్ధాప్య ఛాయలు కనిపించవు. కాపర్ నిల్వలు అధికంగా ఉండడంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోయి వ్యాధి నిరోధక శక్తి వృద్ధి చెందుతుంది.

**మట్టి పాత్రల తో ఉపయోగాలు:**

ఉరుకుల పరుగుల జీవితంలో ఆహారం తినాలంటే తొందరగా తయారు చేసుకోవాలని అల్యూమినియం పాత్రలను అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో ఆహారం విషంతో సమానం అని వైద్య నిపుణులు

2

## కడపలో వైసీపీ 50కి 50 కార్పొరేటర్ స్థానాలు మావే

(మొదటి పేజీ తరువాయి)

సభ్యురాలు చుట్టూ ఉండేవాళ్లంతా భూ కబ్జాలు, అవినీతి చేసే వాళ్లే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రజల సమస్యలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత లాభాలు కోసం పనిచేస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.“ఇప్పుడు కడపలో ‘పి4’ పేరుతో ప్రజలపై భారం మోపుతూ, వారి నుంచి డబ్బులు దోచుకునే వ్యవస్థ నడుస్తోంది” అని ఆరోపించారు.అదే సమయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ధీమా వ్యక్తం చేస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 50కి 50 స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. పార్టీ కార్య కర్తలకు ఎలాంటి ఇబ్బందైనా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యంతో భూగర్భ జలాలకు ప్రమాదం : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

(మొదటి పేజీ తరువాయి)

అనే ఇతివృత్తంతో పాఠశాల పిల్లలు, కళాశాల విద్యార్థులు, ప్రజలతో కూడిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చివరిగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో అందరం భాగస్వాములం అవుతా మని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్, రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నిరందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కెనాల్ కు నీటిని విడుదల చేశారని ఆయన అడుగుజాడల్లోనే ఖాజీపేట మండలం చివరి ఆయకట్టు వరకు నిరంధించేందుకు శనివారం మైదుకూరు వద్ద కేసీ కెనాలకు నీటిని విడుదల చేశామని మండలంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వడంతో పాటు కొండపేట చివరి ఆయిగట్టు వరకు రైతులకు మీరందిస్తామన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జూలై నెలలోనే ఖాజీపేట మండలానికి కేసీ కాలువకు నీరు రావడంతో రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నందిపాడు నీటి సంఘం వెంకటేశ్వర రెడ్డి కెసి కెనాల్ డిఈ పుల్లయ్య, ఏఈ సుబ్బరాయుడు, టిసి నాగమునిరెడ్డి, నీటి సంఘం ప్రెసిడెంట్ పుల్లయ్య, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్ష..

**విశాలాంధ్ర-కడప :** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తమ చాంబర్‌లో మే, జూన్ మాసంలో సంభవించిన మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాతృ మరణాలకు సంబంధించిన కారణాలను, గర్భవతికి అందించిన వైద్య సేవలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను, ఆశాలతో విశ్లేషణ చేయడం జరిగినది. గర్భవతిని 12 వారాల లోపల నమోదు చేయవలయునని, సరైన సమయములో వైద్య సేవలు అందిస్తూ, గర్భవతి సమయంలో, ప్రసవ సమయంలో వచ్చు ఆరోగ్య సమస్యలపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై, ప్రసవ ప్రణాళికలపై, కిల్కారి సేవలపై, అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాతృమరణాల సమీక్ష కమిటీ సభ్యులు డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, కడప నుండి డాక్టర్ నీలిమ,డాక్టర్ బాలాజీ మరియు డాక్టర్ బిందు, డాక్టర్ సాగరకుమారి, సంబంధిత ప్రైవేట్ హాస్పిటల్ కి సంబంధించిన డాక్టర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఆశాలు పాల్గొన్నారు.

## వంట పాత్రలు మారుతున్న వేళ...

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరిస్తున్నారు. ప్రమాదకర క్యాన్సర్ లాంటి రోగాల బారిన పడుతున్నారని హెచ్చరిస్తున్నారు. మట్టిపాత్రలో వంట వండితే ఆహార పదార్థాల రుచులు మారవు. వాటిలోని పోషకాలు అలాగే ఉంటాయి. దీంతో ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అలాగే మట్టి కుండలో నీరు తాగితే ఎంతో మేలు.

**ఆనాటి నుంచే కీలకపాత్ర:**

ప్రపంచ నాగరికతకు సమకాలీన నాగరికతకు సింధులోయ నాగరికత ఇది భారత దేశానికి చెందిన అతి ప్రాచీన నాగరికత అప్పటి ప్రజల మొదటగా ప్రపంచానికి మట్టి ,రాగి పాత్రల ప్రాముఖ్యత తెలియజేశారున వంటలు వండుకోవాలనా, నీరు తాగాలన్న రాగి, మట్టి పాత్రలన్నె ఉపయోగించినట్లు శాస్త్రవేత్తల పరిశోధన వెలుగు చూసింది. వాటి వినియోగంతో అప్పటి ప్రజలు ఆరోగ్యంగా ఉంటూ 120 ఏళ్ళకు పైగా జీవించారని చరిత్రకారుల అభిప్రాయం. క్రమేణా పాత్రల వినియోగం కనుమరుగైంది వాటి విలువ తెలుసుకుని నేటి ప్రపంచం మళ్ళీ వాటి రాగి,మట్టి పాత్రల కీలకం అంటుంది.

**షాపింగ్ మాల్స్ లో విక్రయాలు:**

పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ లో కేవలం మోడ్రన్ వస్తువులను ఇక్కడి ప్రజలకు పరిచయం చేయడం సాధారణం. ఈ మధ్యకాలంలో అన్ని సామాన్యపు దుకాణాల్లో కూడా రాగి ,మట్టి పాత్రలు విక్రయిస్తున్నారు పలు దుకాణాల్లో కూడా రాగి మట్టి పాత్రలు లభిస్తున్నాయి. మట్టి పాత్రలకు గిరాకీ పెరగడంతో కుండల వ్యాపారులు కూడా పలు రకాల ఆకారంలో అందుబాటులోకి తెస్తున్నారు. కుండల గిరాకీ పెరుగుతుంది అంతేకాకుండా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి దిగుమతి అయిన పాత్రలను విక్రయిస్తున్నారు ఆహారం వన్డే అసరమైన పాత్రలన్నీ మట్టితోనే తయారుచేసి పాత్రలను అందిస్తున్నారు.

**రాగి పాత్రలు ఆరోగ్యానికి మంచిది :**

రాత్రి రాగి చెంబులో, కానీ మట్టికుండలో రాగి రేకు,కానీ, నీళ్లు పోసి ఉదయం లేవగానే ఆ నీళ్లు తాగితే ఆ రోజంతా ప్రశాంతంగా ఉంటుంది. సమయానికి ఆకలి కావడం, సమయానికి నిద్ర రావడం జరుగుతుంది. దాదాపుగా ఐదేళ్లుగా ఇలాగే చేస్తున్న. నాకు తెలిసిన వారు చాలామంది రాగి పాత్రలని వినియోగిస్తున్నారు. ఇవి ఆరోగ్యానికి మంచిదని లక్షహరి స్టూడియో యజమాని తెలిపారు.

**ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి:**

ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం కలుషితం కాకుండా ఆరోగ్యాన్ని కబళిస్తుందని పలు సర్వేల్లో హెచ్చరిస్తున్నాయి. చిన్న పిల్లలకు క్యారియర్లు, బాటిల్ కూడా ప్లాస్టిక్ డబ్బాలో నిస్తున్నారు. ఈ పరిస్థితులలో పాత పాత్రను వినియోగించడమే మేలు. వైద్యులు కూడా రాగి ,మట్టిపాత్రలను సూచిస్తున్నారు.

**మట్టి పాత్రలలో వంట రుచిగా ఉంటుంది**

ఆనాటి కాలంలో అన్ని వంటకాలు మట్టి పాత్రలోనే చేసేవాళ్ళం బాగా రుచికరంగా ఉండేవి. నాగరికత అంటూ మట్టి రాగి పాత్రలకు స్వస్తి పలికి నేడు కుక్కర్లు, అల్యూమినియం పాత్రలలో కంటే మట్టి పాత్రలో వండిన వంటలు రుచిగా ఉంటాయి. మట్టి పాత్రలలో ఆహారం వండటం వల్ల నూనె, ఉప్పు,కారం వంటివి పూర్తిగా ఆహారంలో కలిసి పోతాయి.ఇతర పాత్రల్లో వండితే అవి కలుషితమయ్యే అవకాశం ఉంటుంది

**అవగాహన కల్పించాలి :**

నాటి వస్తువుల గురించి వాటి ప్రాధాన్యత ఉపయోగాలపై నేటి తరం విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి. రాగి, మట్టిపాత్రలను వినియోగించడంతో విద్యార్థులకు మంచి ఆరోగ్యంతో పాటు వారి మెదడు చురుగ్గా పని చేసి భవిష్యత్తు బాగుంటుంది.

**ఆరోగ్యాన్నిస్తాయి :**

మట్టి పాత్రలో ఆహారం వండితే, రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లు తాగితే, పోషక విలువలు పెరుగుతాయి. అలుమినియం పాత్రలో ఆహారం వండి తే గ్యాస్ట్రిక్ సమస్యలు వీర్యకణాల సంఖ్య తగ్గి సంతానలేమికి కారణమవుతుంది. మట్టి కుండల్లో వండిన ఆహారం తింటే రక్తహీనత లేకుండా ఉంటుంది రాగి , మట్టి పాత్రలు అందరూ ఉపయోగించడం ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్ ఖాజామొహిద్దీన్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## దోమల నివారణలో భాగంగా గంబూషియా చేపల విడుదల

**విశాలాంధ్ర-కడప :** చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతకొమ్మదిన్నె గ్రామ శివార్లలో ఉన్న నీటికుంటలో గంబూషియా చేపలను వదలడం జరిగింది. ఈ చేపలు దోమల లార్వాలను తిని నశింపజేస్తాయి. ఈ కార్యక్రమాన్ని చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సునీత గారు మరియు సహాయ మలేరియా అధికారి శ్రీ వెంకట రెడ్డి గారు సంయుక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికుంగున్యా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశముండుటతో, దోమల నివారణ చర్యలు విస్తృతంగా తీసుకుంటున్నాం. దోమల లార్వా దశలోనే వాటిని నియంత్రించడమే లక్ష్యంగా గంబూషియా చేపలను నీటికుంటలో వదలడం జరిగింది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు నాగలక్ష్మీరెడ్డి, లక్ష్మయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్దన్మ, ఇంతియాజ్ అహమ్మద్ మరియు ఆరోగ్య సహాయకుడు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ప్రజలకు పథకాలు అందించడమే మా లక్ష్యం :చైర్మెన్ ముక్కారూపానందరెడ్డి

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించడమే మా లక్ష్యం అని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం వివి ఖండ్రిక, ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివి ఖండ్రిక గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు వరం అన్నారు. నా ప్రజలు నా ప్రజలు అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ఇంటింటికీ వెళ్లి ఇంటి యజమానులను ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకుని అందని వారికి అప్పటికప్పుడే సంబంధిత అధికారితో మొబైల్ లో మాట్లాడి ప్రభుత్వ పథకాల అందే విధంగా చేసి వారిని సంతృప్తి పరిచారు. మీకు మేము అండగా ఉంటాం అధైర్య పడవద్దు ఎదైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు అడుగడుగునా ఆత్మీయ ఆహ్వానాలు పలుకుతూ పూలవర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు.పాముల శ్రీను కు వైద్య సహాయ నిమిత్తం రూపానందరెడ్డి 40 వేల రూపాయలు అందరి సమక్షంలో చెక్ అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, సంగరాజు రవికుమార్ రాజు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, గంగరాజు వెంకటేశ్వరరాజు, శివరాజు, తల్లెం రమణారెడ్డి, పోగూరు శివయ్య, దాస రాజు జయప్రకాష్ నారాయణవర్మ,ముప్పాల రాజశేఖర్ రాజు,శ్రీరాం గణేష్, ఎన్ఎస్ఆర్, కంచిరాజు రామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఒ.సి.నెం: 553/F1/2020 తేది: 19.07.2025

### ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | నిధులు | టెండర్ ఐ.డి.లు | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము (ECV) |
|---|---|---|---|---|
| 1 | పురపాలక | 830140, 830153, 830158, 830161 | 4 | రూ.36,60,000/- |
| 2 | సాధారణ నిధులు | 830172, 830180, 830184, 830185 | 4 | రూ.14,46,714/- |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e-procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

**వరుస నెం:1**

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 19.07.2025 : 04.00 PM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 28.07.2025 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 28.07.2025 : 11.15 AM

**షరతులు:** ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు,
మదనపల్లె పురపాలక సంఘము

## ఇనగలూరులో భగ్గుమన్న పాతకక్షలు :దస్తగిరిరెడ్డి వర్గీయులపై దాడి

**విశాలాంధ్ర-తొండూరు:**మండలంలోని ఇనగలూరులో మరోసారి పాత కక్షలు భగ్గుమన్నాయి. ఒకే పార్టీలో కొనసాగుతున్న రెండు వర్గాల మధ్య ఆదిపత్యపోరు అధికమైంది. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం దస్తగిరిరెడ్డి వర్గీయులపై అదే గ్రామానికి చెందిన సమరసింహారెడ్డి వర్గీయులు దాడి చేశారు. ఈ అక్కసు మనుసులో దాచుకున్న దస్తగిరిరెడ్డి వర్గీయులు శనివారం సైదాపురం క్రాస్ వద్ద సమరసంహారెడ్డి వర్గీయులపై దాడి చేశారు.

**దాడిచేసిన వారిపై చర్యలు తీసుకుంటాం: సీఐ**

తొండూరు మండలం ఇనగలూరు చెందిన ఇరువర్గాలపై పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ స్పందించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ ఇనగలూరు నుంచి హరికిశోర్‌రెడ్డి, సమరసింహారెడ్డిలు బైకుపై వెళుతుండగా వారిపై కొంత మంది దాడి చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## కక్ష సాధింపు చర్యలు మంచిపద్ధతికాదు

**విశాలాంధ్ర-పులివెందుల:** కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం మంచిది కాదని రెడ్డి కమ్యూనిటీ డెవప్‌మెంటు సొసైటీ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు కంచర్ల సర్వోత్తమరెడ్డిలు తెలిపారు. పులివెందులలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత 13 నెలలుగా కూటమి ప్రభుత్వం వచ్చి ఎటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, రాష్ట్రంలోని రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్నారన్నారు. మీరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సభ్యుల మనోభావాలు దెబ్బతీసేలా పరుష పదజాలంతో గౌరవప్రదంగా బతుకుతున్న రెడ్లను తిడుతూ ఉన్న మీ వికృత చేష్టలని మేము రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రెడ్డి జాతికి సంబంధించిన ఒక మాజీ మంత్రి రోజాను మీ ప్రభుత్వంలో ఒక భాగమైన ఎంతో విలువైన కుటుంబం నుంచి వచ్చిన నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ విచక్షణ కోల్పోయి, ఒక మహిళ అని చూడకుండా ఒక ఉన్నతమైన పదవులకు న్యాయం చేసిన రోజా వ్యాంపుకు తక్కువ, హీరోయిన్‌కు ఎక్కువ అని సంబోధిస్తూ ప్రసంగించిన వారి కుశంస్కారాన్ని ఖండిస్తున్నామన్నారు. మీరు మీ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే కేసులతో, ఇండ్ల మీద దాడి చేస్తూ ఏ ఒక్క రెడ్డి నాయకున్ని ఉంచకూడదు, ఉండనివ్వద్దు ఉంటే మా పరిస్థితి ఎలా ఉంటుందని, మీరు ఈ విధంగా చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఎల్లకాలం ఏముండదు ఏదో ఒక రోజు మిమ్మల్ని దేవుడు శిక్షిస్తారన్నారు. మీరు ఏదైతే ఈ రోజు చేస్తున్నారో, ఈ సంస్కృతిని రాష్ట్రంలో అవలంబిస్తున్నారో అదే సంస్కృతిని రేపొద్దున వచ్చిన ఏ నాయకుడైనా మీ మీద ప్రయోగిస్తే మీ పరిస్థితి ఏంటి అనేది ఒక విషయం మీరు ఆలోచించుకోవాలన్నారు. రెడ్డి సామాజిక వర్గం రెడ్డి జాతి చాలా గౌరవప్రదంగా, సభ్య సమాజంలో చాలా గౌరవ మర్యాదలతో ప్రతి ఒక్కరిని మన అనుకొని చూసుకునే ఒక రెడ్డి జాతి సభ్యులనుద్దేశించి మీరు, మీ వంది మాగదులు చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే మా ప్రయత్నంలో చివరి శ్వాస వరకు పోరాడుతామన్నారు. ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోను అమలు చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా మీరు, మీ ఆలోచనలు ఉండాలని రెడ్డి సామాజిక వర్గ సభ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మీరు ప్రవర్తిస్తే మీ ప్రభుత్వాన్ని మిమ్మల్ని గద్దె దించేంతవరకు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా మీ వేష భాషలన్ని రెడ్ల మీద ప్రయోగిస్తే ఖబడ్దార్ కూటమి నాయకులారా జాగ్రత్త అన్నారు.

## తాహశీల్దార్‌ను సన్మానించిన తెదేపా యువ నేత మల్లికార్జునరెడ్డి

**విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం :** మండల రెవెన్యూ అధికారిగా తాహశీల్దార్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన కార్తీక్ బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాలవుతో పుష్పగుచ్చాలతో ఆయనను కలిశారు. అనంతరం మండలంలో అధికంగా పేద ప్రజలు ఉన్నారని ప్రజలు యొక్క సమస్యలను పరిష్కరించేందుకు అధికారిగా దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ఎక్కువ మండలంలో భూ సమస్యలే అధికంగా ఉన్నాయని ఎస్సీ ఎస్టీ భూములు వారికి చూపించే విధంగా తమరు దృష్టి పెట్టాలని ఈ ప్రాంత ప్రజలు అధికంగా పేదవాళ్లు ఉన్నారన్నారు పరిష్కారానికి అధికారులుగా దృష్టి పెట్టాలన్నారు ఈ విషయంపై తహశీల్దార్ మాట్లాడుతూ తను దృష్టికి పలువురు ప్రజలు నేతలు తెచ్చారని జిల్లాస్థాయి డివిజన్ స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని వారికి తెలిపినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్ వర్షిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, శివ యాదవ్ రామాంజనేయులు చంద్ర ఓబుల నాయుడు, నాగిపోగు మధు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

### ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి హెచ్చరిక

**విశాలాంధ్ర-పులివెందుల:** విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులను హెచ్చరించారు. లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోనని అంబేద్కర్ ప్రతిభా గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులు సమయపాలన పాటించాలని తెలిపారు. అలాగే విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే, స్కూల్‌లో రాజకీయాలు చేస్తే సహించేది లేదు.అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందరు ఉపాధ్యాయులు సంఘటితంగా ఉండి పాఠశాల నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి, టాయిలెట్లు, బాత్రూములు చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీలతో వివరాలు తెలుసుకున్నారు.కుళ్లిపోయిన కూరగాయలు ఉండ డంతో వాటిని పరిశీలించి, వెంటనే సంబం సప్లయర్ తో మాట్లాడి తాజా కూరగాయలను సప్లై చేయాలని, మరొకసారి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో బోజన నాణ్యత, సంబంధించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయపడకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వ తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలు : కమిషనర్ శేషఫణి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** పురపాలక పరిధిలో ఆస్తి,నీటి పన్నులు, వ్యాపార లైసెన్సు ఫీజు వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. ఇందుకు సంబంధించి కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటి, నీటి పన్నులతో పాటు వాణిజ్య సముదాయాలకు సంబంధించిన వ్యాపార లైసెన్సు ఫీజుల పాత బకాయిలను, ప్రస్తుత ఏడాది బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తే ఆగస్టు ఒకటవ తేదీ నుండి ప్రత్యేక బృందాలు ఇళ్ల వద్దకు వచ్చి కుళాయి కనెక్షన్లను తొలగించడమే కాకుండా వాణిజ్యసముదాయాల వ్యాపార లైసెన్సులు రద్దుచేసి పురపాలక చట్టం 1965 మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని శేషఫణి ఆ ప్రకటనలో వివరించారు. ప్రజలు ఈనెల 31వ తేదీ లోపు అన్ని రకాల బకాయిలను చెల్లించి పట్టణ అభివృద్ధికి తమ తోడ్పాటు అందించాలని కమిషనర్ సూచించారు.

## స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్:**పంచాయతీ స్వచ్ఛ తకు ప్రతి ఒక్కరూ సహ కారం అందించాలని పోరు మామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్‌సి ఓబులేష్ పేర్కొన్నారు. శనివారం పంచాయతీ లోని ట్రేడ్ లైసెన్స్ దారులకు స్వచ్ఛత విషయమై నోటీసులు జారీ చేశారు. ప్రతి ఒక్కరు తమ దుకాణాల పరిధిలో వచ్చే చెత్త అట్టపెట్టెలు ఇతర వ్యర్థాలను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని వారు సూచించారు. వరికుంట్ల బస్టాండ్ నుంచి మసీదు వరకు ఉన్న దుకాణదారులకు పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి వారి నోటీసులు అందజేసి పారిశుద్ధ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాధాకృష్ణ, వెంకటరామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అంతకుమునుపు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల పంచాయతీలోని నాలుగు సచివాలయాల ప్రతి సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

## జాతి కోళ్ళు చోరీ

**విశాలాంధ్ర-గాలివీడు :** మండల పరిధి గోరాన్ చెరువు గ్రామం కాలనీ సమీపంలో ఉన్న మాజీ ఎంపీటీసీ సభ్యుడు దాసరి చిన్నరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పెంపకంలో ఉన్న భాగంగా 20 నుంచి 30 జాతి కోళ్లను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సీసీ కెమెరాల ఉన్నప్పటికీ చాకచక్యంగా దొంగిలించారు. వీటి విలువ దాదాపు రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు ఉండవచ్చని అంచనా. ఈ విషయంపై బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా, పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**విశాలాంధ్ర-కలికిరి :** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని కలికిరి మండలంలో షాపుల వారికి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలన్నారు. కలికిరి మండలం షాపులు వారందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండల అభివృద్ధి అధికారి, డిప్యూటీ అభివృద్ధి అధికారి పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహల్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్

**విశాలాంధ్ర-కలికిరి :**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని కలికిరి మండలం మహల్‌లో షాపుల వారికి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ చైర్మన్ సాదికుల్లా హుస్సేన్ జడ్పీ స్కూల్ నిజాముద్దీన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఐటిడిపి అధ్యక్షుడు షబ్బీర్కలికిరి మైనారిటీ ప్రెసిడెంట్ మున్వర్ అలీ, మైనారిటీ అధ్యక్షులు ఫైరోజ్, కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : వెంకతరత్నం

**విశాలాంధ్ర-గాలివీడు :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కుంటేనే ఆరోగ్యంగా ఉండగలుగుతామని మండల ప్రత్యేక అధికారి, జిల్లా డ్వామా పీడీ టి.వెంకతరత్నం పేర్కొన్నారు. మూడవ శనివారం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయి తీలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, నాలుగురోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్, ఎంఈఓలు నాగరాజు, శ్రీనువాసులు, పీఆర్ జేఈ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ, ఏఓ జాబీర్ అహమ్మద్, కార్యాలయం, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు డోర్ టు డోర్ కార్యక్రమం

### మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు ఉద్ఘాటన

**విశాలాంధ్ర - వీరబల్లి :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే కూటమి ప్రభుత్వం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల టిడిపి అధ్యక్షులు ఎం. భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు, అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో వీరబల్లి మండలంలో పలు గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు ఏం. భానుగోపాల్ రాజు ఓదివీడు కస్పా, మట్లి పెద్దూరు, బోడుమల్ రెడ్డి గారి పల్లి, వడ్డేపల్లి, పెదివీడు హరి జనవాడ, రాగి మాను దీన్నే పల్లె తదితర గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. ఇంటిం టికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పటికీ అందని కుటుంబ వివరాలను కూడా నమోదు చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో మట్లి, సంఘం వాళ్ళ పల్లి,సర్పంచ్‌లు నాగార్జున చారి, రామాంజనేయులు, సీనియర్ నాయ కులు నాగభూషణం నాయుడు, ఎం.సుధాకర్, భాస్కర్ రాజు, ధర్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాం ప్రసాద్ నాయుడు, చంద్రబాబు నాయుడు, వెంకట రాంప్రసాద్ శ్రీనివాసులు, శ్రీరాములు, చలపతి, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, గురువర్ధన్ రెడ్డి, చిన్నమ్మరాజు, శంకరయ్య, వెంకటరమణ, రాజేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం - ఎండిఒ,ఇఒ

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఎండిఓ సిహెచ్ నాగార్జునరావు, ఇఒ డివి ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఎంపిడిఓ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ర్యాలీ టోల్ గేట్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు.ప్లాస్టిక్ కవర్లు అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ప్లాస్టిక్ కవర్లు అమ్మకూడదని అనేక మార్లు చెప్పడం జరిగిందన్నారు.జిల్లా స్థాయి అధికారులు ఆఖస్మిక తనిఖీలు నిర్వహిస్తారన్నారు.ప్లాస్టిక్ కవర్లు నిర్మూలించాల్సిన ప్రధాన భాద్యత మన అందరిపైన ఉందన్నారు. అందరం కలసి సమన్వయంతో పని చేసి ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎపిఓ మృత్యుం జయరావు, మండల విద్యాశాఖ అధికారులు సుందరంబాబు, కొదండనాయుడు, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బుడిగి శివయ్య, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, పంచాయితీ స్టాఫ్ ముప్పాల సుధీర్ కుమార్ రాజు, ఉంగరాల ప్రసాద్,సంగరాజు రవిశంకర్ రాజు, సుబ్రమణ్యం,హెచ్ఎంఎం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పూజలు

**విశాలాంధ్ర - సుండుపల్లి :** మండల పరిధిలోని ఆరోగ్యపురం ఎంజేఆర్ కాలనీలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆషాడ మాస శనివారం స్వామివారికి అభిషేకం పూల అలంకరణ నైవేద్యం సమర్పించడం జరిగింది పెద్ద బిడికి చెందిన కీర్తి శేషులు కోమటివాలి బాయి లక్ష్మానాయక్ కుమారుడు బాబు నాయక్ శారద కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి రూ.1616 విరాళం ఇచ్చారు. పింఛ చెందిన వేణుగోపాల్ పార్వతి స్వామి వారికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకొని భక్తులకి తీర్థప్రసాదాలు అందజేసినట్లు అర్చక స్వామి అమ్మునాయక్ తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లు పాఠశాలల తనిఖీల నివేదికలపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-రాయచోటి:** సంక్షేమ హాస్టల్లో పాఠశాలల తనిఖీల నివేదికలపై చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సాంఘిక, వెనుకబడిన తరగతుల, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలలో ఉన్న వసతులు తదితర అంశాల తనిఖీ పైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 156 సంక్షేమ హాస్టళ్లను, 2176 సంక్షేమ పాఠశాలలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే తనిఖీ చేసిన హాస్టల్లో, పాఠశాలలపై నివేదికలను సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు అందిన నివేదికలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. కొన్ని హాస్టళ్లు, పాఠశాలలో ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా వుండాలి - సీఐ

విశాలాంధ్ర -కడప : బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, బయనపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర హై స్కూల్‌లో శనివారంఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ విద్యార్థులతో మమేకమై, వారికి సమాజం పట్ల బాధ్యత, భద్రత, నైతిక విలువలపై చక్కటి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, చిన్నారులపై నేరాలు, మొబైల్ వినియోగం దుర్వి నియోగం, ట్రాఫిక్ నిబంధనలు, డిజిటల్ భద్రత, శక్తి యాప్ ప్రాధా న్యత వంటి ప్రధాన అంశాలపై సీఐ అవగాహన కల్పించారు. ముఖ్యం గా సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే అపరిచిత వ్యక్తుల పరిచయాలు చాలా ప్రమాదకరని విద్యార్థులను హెచ్చరిం చారు.ఈ అవగాహన కార్యక్రమంలో బద్వేల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ పాఠశాల యజమాని రాజమోహన్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతే ఆరోగ్యానికి తొలిమెట్టు : ఎంపీడీవో దివిజా సంపతి

**విశాలాంధ్ర -ఖాజీపేట :** ఆరోగ్యమే మహాభాగ్యమని పరిసరాల శుభ్రతే ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి తొలిమెట్టని ఖాజీపేట ఎంపీడీవో దివిజా సంపతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ఖాజీపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ప్రాంతం పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా స్వచ్ఛంద స్వచ్ఛ దివస్, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడం గురించి నినాదాలు చేస్తూ ఖాజీపేట మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజాసంపతి, ఖాజీపేట పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, డిపిఆర్‌సి కోఆర్డినేటర్, వెలుగు బృందం, డ్వాక్రా మహిళలు, జడ్పీ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల వక్ఫ బోర్డు ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా - ఇన్సాబ్

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** ముస్లిం సోదరుల పై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సవతి ప్రేమ చూపించడం సరైన పద్ధతి కాదు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ ప్రభుత్వాలపై మండి పడ్డారు.ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఇన్సాబ్ ఆఫీస్ ఆవరణంలో ఫిరోజ్ అధ్యక్షతన శనివారం 4,30 నిమిషాలకు సమావేశం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడంతో కులాలకు, మతాలకు, ప్రాంతాలకు చిచ్చు పెట్టడం ముస్లింలను ఇబ్బంది పెట్టి సవతి ప్రేమ వల్లే చూపిస్తున్నారని వారన్నారు.అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వత్తు బోర్డు ఆస్తులపై కాజేసీ ముస్లింలకు ఆదాయాన్ని చేకూరుస్తున్న ఆస్తులు గనుక వాటిని ఏదో విధంగా లేకుండా చేయాలన్న తీరు మార్చుకోవాలని వారన్నారు, దుల్హన్ పథకాన్ని అమలులో చేయడంలో చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం ఎవరికి ముస్లిం సోదరులు ఆదుకోవాలని అన్నారు. అలాగే పట్టణంలో ఒక ఒక ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవనాలు సాగిస్తున్నాయి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది, ఎస్సీ ఎస్టీ బీసీల వలే ముస్లిమ్స్ కూడా 300 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని వారు కోరారు ఎలాంటి షూరిటీ లేకుండా బ్యాంకు నుండి ప్రతి వ్యాపారస్తునికి రెండు లక్షల వరకు రుణాలు అందించి వారు చేస్తున్న పని ప్రోత్సాహానికి ఆర్థికంగా సహాయం అందించాలని వారు కోరారు.కార్యక్రమంలో ఇన్ సబ్ జిల్లా నాయకులు ఇస్మాయిల్, మండల నాయకులు ఫిరోజ్, సఫా, చాంద్ భాషా, వీరవల్లి, రఫీ, హుస్సేన్, ఫారుక్, అబ్దుల్లా, మహబూబ్ బాషా, మౌలాలి, మధు, వీరయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పందులు పెంపకం యజమానులకు నోటీసులు

**విశాలాంధ్ర - సుండుపల్లి :** గ్రామంలో పందుల పెంపకదారులకు నోటీసులు జారీ చేశారు. సుండుపల్లి పంచాయతీలో ఎక్కడా కూడా పందులను జనావాస ప్రాంతంలో తిరగకూడదని తెలియ జేశారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో షెడ్డు వేసుకొని ఆ షెడ్యూల్లో మాత్రమే పెంచుకోవాల్సిందిగా తెలియజేశారు. జనావాసాలలోకి వదిలిన ఎడల వారి పైన కేసు నమోదు చేసి పందులను గ్రామపంచాయతీ హ్యాండ్ ఓవర్ చేశారు. పందుల పెంపకదారుల పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తెలియజేశారు.

## కడప సమగ్రాభివృద్ధి, సుస్థిర అభివృద్ధికి సిపిఐ పోరాటాలు

### సిపిఐ నగర కార్యదర్శిగా యన్.వెంకట శివ తిరిగి ఎన్నిక.. సహాయ కార్యదర్శిలుగా ఉద్దే మద్దిలేటి, శంకర్ నాయక్ 63మందితో కౌన్సిల్ సభ్యుల ఎన్నిక

**విశాలాంధ్ర-కడప రూరల్ :** కడపలో నగరంలో జరిగిన సిపిఐ నగర 7వ మహా సభలో నగరాభివృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకై సిపిఐ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ చేపట్టినట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట శివ మాటాడుతూ మహాసభలో సిపిఐ నగర కార్యదర్శిగా తిరిగి ఎన్నికైె నానని, సహాయ కార్యదర్శిలుగా మద్దిలేటి శంకర్ నాయక్‌లు,21 మందితో కార్యవర్గం, 63 మందితో కౌన్సిల్ సభ్యుల ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కడపను స్మార్ట్ సిటీగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో కేటాయింపులు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకం (యుజిడి) పరిపూర్తిచేయాలన్నారు. పాత కడప చెరువుతో సహా నగరంలోని చెరువులన్నింటిలో సుందరీకరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలన్నారు.మురికివాడ ప్రాంత కాలనీలలలో మౌళిక వసతులను మెరుగుపరచాలన్నారు. కడపలో సిటీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కడప నగరం జలమయం, మురికిమయం,అవినీతిమయం నుండి విముక్తికై నగర సమగ్ర అభివృద్ధికై ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించాలన్నారు. అర్హులైన పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, టిడ్కో ఇళ్ళ పెండింగ్ పనులను పరిపూర్తి చేసి లబ్ధిదారులు అందరికీ వెంటనే ఇవ్వాలన్నారు. ఆలంఖాన్ పల్లె స్మశాన సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన మద్యం బార్లు, షాపుల విచ్చలవిడి అక్రమ అమ్మకాలను కట్టడి చేయాలన్నారు. నగరంలో దొంగతనాలు తదితర క్రైమ్ రేటు నియంత్రణకు, బాలికలు, మహిళలపై వేధింపుల కట్టడికి పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. రిమ్స్ అభివృద్ధికి నిధులు కేటాయించి, డాక్టర్ల కొరత తీర్చాలన్నారు. వీటన్నింటిపై రానున్న కాలంలో ప్రజా పోరాటాలను నిర్వహించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. ఈ సమావేశం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు ఉద్దే మద్దిలేటి, బి.శంకర్ నాయక్, నగర కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్ రెడ్డి, బ్రహ్మం, లింగన్న, మునెయ్య,భాగ్యలక్ష్మి, యేసు రత్నం, పకీరప్ప, శివ నాగేంద్ర, శివతేజ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల అరెస్టు తప్ప అభివృద్ధి పట్టదా..?

### ఏకంగా మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం నీచమైన పాలన

### ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ధ్వజం

**విశాలాంధ్ర- వీరబల్లి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైసిపి నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం వైసీపీ నాయకులకు ఉన్న భూములు కూడా దౌర్జన్యంగా తీసుకోవడం వంటివి జరుగుతున్నాయి. అదేవిధంగా మహిళలకు కూడా రాష్ట్రంలో రక్షణ లేకుండా పోవడం వైసీపీ నాయకులను ఒక్కొక్కరిని అరెస్టులు చేస్తూ కేసులు బనాయిస్తూ పోలీసులను అడ్డం పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి బడా నాయకులపై అక్రమ కేసులు పెడుతూ ఉండా రని తెలుగుదేశం అధికారంలోకి రాగానే రాష్ట్రాల అభివృద్ధి చెందుతుందని పలువురు అనుకున్న కూడా దానికి తోడు వైసీపీ నాయకులపై దాడులే నిర్వహిస్తున్నారు. కానీ రాష్ట్ర అభివృద్ధి మాత్రం శూన్యమని వీరబల్లి మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. రాజంపేట నియోజకవర్గ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేస్తున్నారని సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని మిథున్ రెడ్డి నాలుగు సార్లు ఎంపీగా గెలవడం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న వ్యక్తిని కూడా అరెస్టు చేయడం చాలా బాధాకరమని ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామన్నారు. మిథున్ రెడ్డి అరెస్టు ఎందుకు చేశారని ఏ ఆధారం లేకుండా అరెస్ట్ చేయడం మంచిది కాదని సీఎం చంద్రబాబునాయుడు వైసిపి నాయకులపై అక్రమ అరెస్టు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తే రాష్ట్రాన్ని గడగడలాడిస్తామన్నారు రాష్ట్రంలో దౌర్జన్యాలు మానభంగాలు ఎక్కువైనాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు చైల్డ్ డెవలప్‌మెంట్, ఆటిజమ్‌పై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** పిల్లల ఎదుగుదల, తెలివితేటలు, ఎదుగుదలలోని లోపాలను, చదువులో వెనుకబాటుతనం, మాట సమస్యలు, వినికిడి లోపాలు మొదలగు సమస్యలపై అలాగే ఆటిజమ్- ఆక్టివిటీ, బుద్ధిమాంద్యం తదితర సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యులచే ఆదివారం నగరంలోని ఐఎంఏ హాలు నందు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అస్యూర్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు పాల్గొంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. ముఖ్యంగా ప్రముఖ చిన్నపిల్లల మానసిక వైద్యుడు డాక్టర్ ఎన్.సోమశేఖర్ (రెయిన్‌బో హాస్పిటల్ హైదరాబాద్), ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ నాగేంద్రప్రసాద్, డా.కె.ఓబుల్‌రెడ్డి, డా.వంశీధర్ వంటి ప్రముఖ డాక్టర్లు ఈ కార్యక్రమానికి హాజరై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

## లింగాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**విశాలాంధ్ర - లింగాల :** కడప జిల్లాలో మిడ్‌డే మీల్ పథకాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో శనివారం ప్రాజెక్టు డైరెక్టర్ మరియు పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కమిటీ స్పెషల్ ఆఫీసర్ జి రాజ్యలక్ష్మి లింగాల మండలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన నిర్వహించారు. లింగాలలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఈ కిచెన్ ఏర్పాటు చేయవలెనని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన విధివిధానాలు, నిర్మాణ యోజనలపై చర్చించి తుది నిర్ణయానికి రావడానికి ఈ పర్యటన నిర్వహించినట్లు తెలిపారు.ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ త్వరలోనే కార్యరూపం దాల్చనుంది.

## స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర

**విశాలాంధ్ర -నందలూరు:** స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం ద్వారా స్వర్ణాంధ్రను సాధించవచ్చు అని ఎంపీడీవో రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండలం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాలయము నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు బీట్ ద హీట్ కార్యక్రమం పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఓ పి ఆర్ డి సునీల్ కుమార్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ ని కలిసిన ఇర్ఫాన్ బాషా

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆ వార్డు కౌన్సిలర్, ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.ఇర్ఫాన్ భాష శనివారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్‌ను కలిసి పెండింగ్ పనులపై చర్చించారు. మైదుకూరు రోడ్డులోని సైడ్ కెనాల్స్ ద్వారా మురుగునీరు సరిగా ప్రవహించటం లేదని, పాత్ హెూల్స్ ఏర్పాటు చేసి, పూడికలు తీస్తే సమస్య పరిష్కారం అవుతుందని అందుకు త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. అలాగే ఔట్సోర్సింగ్ కార్మికులు గత కొద్ది రోజుల నుండి విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనడం వలన పట్టణంలో పారిశుద్ధ్యం అటక ఎక్కిందని అందుబాటులో ఉన్న కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయించాలని ఆయన కమిషనర్ ను కోరారు. ఔట్సోర్సింగ్ కార్మికుల డిమాండ్లను తెలియజేసే దిశగా కమిషనర్ నివేదిక ప్రభుత్వానికి ఒక లేఖ రాయాలని కోరారు.

## కామనూరులో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** కామనూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో బాగంగా వైద్యాధికారి డా.హనీఫ్ బాబా ఆధ్వర్యంలో జమ్మలమడుగు డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరో గ్యశాఖదికారి డా.గీత ముఖ్య అతిథిగా పాల్గొని ఆరోగ్య సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డా.గీత మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణం దినోత్సవం స్ఫూర్తితో అవసరం లేని ప్లాస్టిక్ ఉపయోగాన్ని నివారించడం మరియు సంబందించిన కాలు శ్యాన్ని తగ్గించడమే లక్ష్యం గా ప్రచారం చేపట్టాలని ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలకాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణాన్ని శుభ్రం చేయడం జరిగింది. అనంతరం ఆరోగ్య సిబ్బంది తో ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల గురించి ప్రజలందరికి అవగాహన కల్పిస్తాము అని ప్లాస్టిక్ వాడకం మానివేస్తాము అని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందడుగు వేస్తాము అని ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులను, ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కృష్ణమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు డిపిఎంఓ శ్రీను, హెల్త్ సూపర్వైజర్స్ వర ప్రసాద్, చంద్ర కళ, సీనియర్ అసిస్టెంట్ మధు, ఫార్మాసిస్ట్ సురేంద్ర, ల్యాబ్ టెక్నీసియన్ ప్రసాద్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం - ఎంఈఓ

**విశాలాంధ్ర-వీరబల్లి :** స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దూరు /మట్లిలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న వీరబల్లి ఎంఈఓ 2 కృష్ణయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి మానవాళికి హాని కలిగిస్తుందని దాన్ని తగ్గించాలని విద్యార్థులను కోరారు. మన రోజువారి అవసరాల నిమిత్తం వాడే సంచులను బట్టలతో తయారుచేసినవిగా ఉండేటట్లుగా చూసుకోవాలని చిన్నచిన్న అవసరాలకు బట్టలతో తయారుచేసిన సంచులు వాడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు వల్లూరి జయన్న మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మన నిత్య జీవితంలో భాగమైపోయిందని ఐదు మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ ని మనం నిషేధించాలన్నారు. అన్నమయ్య జిల్లా అసోసియేట్ సైన్స్ ఆఫీసర్ పల్లం రామచంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి సరిదిద్ద లేనినష్టం జరుగుతుందని దీనివల్ల భూతాపం మరింత పెరిగి భూ ఉష్ణోగ్రతలలో మార్పులు వస్తాయని దీనిపైన సమాజంలో విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నయాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం ద్వారా ఈ సమస్యలను కొంతవరకు తగ్గించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల లో ప్లాస్టిక్ వాడకం దాని ప్రభావం పైన విద్యార్థులకు వ్యాస రచన వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, లక్ష్మీ నారాయణ, శ్రీరాములు, పీడీ మదన్ మోహన్, జగదీశ్వరయ్య, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర -నందలూరు :** మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో 41 రోజుల మండల పూజ మహెూత్సవంలో హెూమము, నవగ్రహ శాంతి, మూలవిరాటునకు అభిషేకము, సంప్రోక్షణా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంప సుధాకర్ మాట్లాడుతూ ఆదివారం కోదండ రామాలయ దేవస్థానము నందు ఉదయం 10 గంటలకు సీతారాముల వారి కళ్యాణోత్సవము, అనంతరం గ్రామోత్సవము అనంతరం అన్నదాన కార్యక్రమము జరుగును అని కావున భక్తాదులు పాల్గొనాలని ఆయన కోరారు.

## మిట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "హెల్పింగ్ హాండ్స్" కార్యక్రమం

**విశాలాంధ్ర-మదనపల్లె::** అంగళ్ళు సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాలలోని ఎం.సి.ఏ విభాగం వారు మరియు మిట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "హెల్పింగ్ హాండ్స్" కార్యక్రమాన్ని మదనపల్లెలోని చైతన్య ఫౌండేషన్ లో విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం.సి.ఏ మొదటి సంవత్సరం విద్యార్థులు దాదాపు 100 మంది లబ్ధిదారులకు రైస్ బ్యాగులు, నూనె ప్యాకెట్లు, నోట్‌బుక్స్ మరియు ఇతర అవసరమైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఆర్. మారుతముత్తు, డా. జూడ్ మోసెస్ అంటో దేవకాంత్, శ్రీమతి కె. కవిత కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. మొత్తం 50 మంది మొదటి సంవత్సరం ఎం.సి.ఏ విద్యార్థులు ఈ సేవా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని సమాజంపై విభాగం యొక్క సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు.

## ప్లాస్టిక్ రహిత మండలాన్ని ఏర్పాటు చేద్దాం

**విశాలాంధ్ర-పెద్దమండ్యం :** మండలంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి మండలాన్ని ఆహ్లాద కరమైన్ మండలంగా ఏర్పాటు చేయాలని నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛా ఆంధ్ర స్వచ్ఛా దివస్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ మరియు యే పి ఓ సురేంద్ర రెడీ తెలిపారు మండలంలో ప్రతి దుకాణ ము దగ్గర ప్లాస్టిక్ రహిత గ్రామము మండలాన్ని ఏర్పాటు చేయాలని దానివలన అందమైనా ఆహ్లాదకర మైనా ఆరోగ్య వంత మైనా మండలం గా ఏర్పాటు కావడానికి ప్లాస్టిక్ రహిత గ్రామము ఏర్పాటుకు కృసి చేయాలని వారు తెలిపారు ఈ కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ అధికారులు దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## నాణ్యతగా పనులు చేపట్టాలి

### జనసేన పార్టీ బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ బసవి రమేష్

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బసవి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ కాశినాయన మండలంలోని ఉప్పులూరు పిట్టికుంట రెండు ఊర్లకు మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు నాసిరకంగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు నాశిరకం ఇసుక కంకర, కడ్డీలు ప్రతి ఒక్కటి ఏది కూడా నాణ్యత లేకుండా వాడటం ఏమిటని జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్దేశం కాంట్రాక్టర్ నీరు కారుస్తున్నారన్నారు. దీనిపై ఒక పత్రిక విలేకరి ఏఈ నారాయణరెడ్డికి ఫోన్ చేసి జనసేన ఇంచార్జ్ రమేష్ వచ్చారు కదా అని ఏఈని అడగగా వాళ్లు లెక్క కోసం వచ్చారులే వాళ్లతో ఏమైతది అని చెప్పడం జరిగింది. దానిని విలేకరుల సమావేశంలో అడగగా ఏఈకి ఫోన్ చేసి అడిగారు. ఏఈ ని సమాధానం అడుగుతే మాట దాటవేస్తున్నాడు. దానికి సమాధానం చెప్పడం లేదు దీనిపై సమగ్ర విచారణ జరిపించి నాణ్యమైన పనులు జరిపే అంతవరకు దీనిపై పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు పుల్లూరు ఖలీల్ భాషా, పోరుమామిళ్ల మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, తమ్మిశెట్టి రమణయ్య, శ్రీకాంత్, జమాలయ్యా, పవన్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడడం తగ్గించు పర్యావరణాన్ని పరిరక్షించు

### అన్ని పంచాయతీలలో ర్యాలీలు

**విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం :** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ ఆంధ్ర స్వచ్ఛభారత్ స్వరన్నాంధ్ర కార్యక్రమాలతో అన్ని పంచాయతీలలో ర్యాలీలు కార్యక్రమం మానహారాలు కార్యక్రమాన్ని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండల అధికారులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్ర కార్యాల ఆవరణల పర్వవరణ పరిరక్షణ ప్లాస్టిక్ ను వాడితే ప్రజలు ఆరోగ్య హానికరం కల్పిస్తారని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తాం స్వచ్ఛ, ప్రకృతి, స్పష్టంచు, ప్లాస్టిక్ ఒక పెనుబోతామని ప్లాస్టిక్ రహిత సమాజా స్వచ్ఛ సమాజం ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డ సంచులు ముద్దు అంటూ ర్యాలీలు చేపట్టారు సోమిరెడ్డి పల్లె సచివాలయం పరిధిలో కోడలి నందు ర్యాలీ చేపట్టారు. ముడమాల సర్పంచ్, భర్త వేమిరెడ్డి ముని రెడ్డి వారి సిబ్బందితో ర్యాలీ కార్యక్రమం చేపట్టి ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించారు. తోట్లపల్లి సర్పంచ్, లక్ష్మీదేవి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది విస్తరణ అధికారి ఈవోపీఆర్డి గంప వెంకటసుబ్బయ్య, రేకులకుంట కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగు భూమికి బాగు

**విశాలాంధ్ర-లింగాల:** నవధాన్యాల సాగు భూమి మంచిదని ప్రకతి వ్యవసాయ విభాగపు మాస్టర్ ట్రైనర్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతు యమ్మనూరి వెంకటనారాయణ రెడ్డి ప్రధాన పంట చీనిలో (పీఎండీఎస్ ) నవధాన్యాల సాగు చేయడం జరిగింది వాటిలో 30 రకాల విత్తనాలతో బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఎకరానికి 20 కేజీల చొప్పున విత్తడం జరిగిందని, వాటి వేర్ల నుండి ఒక్కొక్క మొక్క నుండి ఒక సేంద్రియ కర్బనమనేది భూమికి అందివ్వడం జరుగుతుంది వాటి వల్ల సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది భూమి గొల్లవారి సారవంతం పెరిగి ప్రధాన పంటకు కావలసిన పోషకాలను అందివ్వడం కర్బన శాతాన్ని పెరిగింది భూమిలో చవటను విరిగి భూమి మంచి పోషక విలువలతో తయారవుతుంది నవధాన్యాలు ఇప్పుడు వాటిని 45 రోజుల దశ రావడంతో వాటిని భూమిలోకి కలగదునుకోవడానికి రైతు సిద్ధంగా ఉండడం జరిగింది వీటివల్ల నాకు ఎరువు పెట్టుబడి తగ్గి ఇది ఎరువుగా కూడా నాకు ఉపయోగపడిందని రైతు సంతోషం వ్యక్తం చేశాడు ఈ పద్ధతి చేయడం వల్ల మా ప్రధాన పంట చిని చిగుర్లు బాగా రావడం మొక్కలు బాగా ఎదగడం గమనించి నాకు ఎంతో సంతోషం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్, జోసెఫ్,రమణయ్య రైతులు పాల్గొన్నారు

### అక్కులుగారిపల్లెలో..

మండలంలోని ఆక్కులాగారిపల్లి గ్రామంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు లోకు నాథ్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో 1 ఎకరాకి 30 రకాల విత్తనాలతో 30 ల తో 4.00 ఎకరాలలో (నవధాన్యాలు)వేయడం జరిగింది. సుమారు వేసిన 46 రోజుల తర్వాత పంట కోత ప్రయోగం చేసి పొలం లో ప్రకృతి వ్యవసాయ బయో మాస్ కోసం చేయడం జరిగింది. 5లి5 కొలతలతో చేయడం 49.500 దిగుబడి వచ్చింది. దీనిబట్టి 1.00 ఎకరాలో వేయడం వల్ల 8019 బయో మాస్ వచ్చింది అని అంచనా వేయడం జరిగింది. ఈ %లావీణా% వేయడం వల్ల ప్రకృతి వ్యవసాయం లో ప్రధాన పంట చీని పంట కు మంచి దిగుబడి వస్తుంది. .ఇక్కడ రైతు కూడా వారి అనుభవంతో వేయడం వల్ల భూమి లో సారావంతం చేసి ప్రధాన పంట లో దిగుబడి బాగా వచ్చింది భూమి గుల్లవారి నీటిని పట్టుకునే గుణాన్ని కలిగి ఉంటుందని అదేవిధంగా నవధాన్యాల వారి నుంచి భూమికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది అని చెప్పారు. ఈ ఫీల్డ్ లో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, జోషాప్,యూనిట్ ఇంచార్జ్ జయనాయక్, ,యశోద, రమణ, ు రైతు లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు

## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం -పర్యావరణాన్ని రక్షిద్దాం

**విశాలాంధ్ర -మదనపల్లి:** ప్రభుత్వం చేపట్టిన ప్లాస్టిక్ నివారణ పై శనివారం తరిగొండ గ్రామపం చాయతీలో విద్యార్థులతో మానవహారం నిర్వహిం చారు ఈ సందర్భంగా మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం ఉద్దేశంతో రాష్ట్రవ్యా ప్తంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో ప్లాస్టిక్ను నివారించే చర్యలు తీసుకోవాలన్నారు అలాగే ఇంటి నుంచి దుకాణాలకు వచ్చే సమ యం లో చేతి బ్యాగులు అలవరించికోవాలని కోరారు. ప్లాస్టిక్ లేని రాష్ట్రంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలవాలని కోరారు.

## జీతాలు ఇప్పించేందుకు కృషి: సర్పంచ్

**విశాలాంధ్ర-వేంపల్లి:** జీతాలు ఇప్పించేందుకు తాను కృషి చేస్తానని సర్పంచ్ శ్రీనివాసులు పంచాయతీ సిబ్బందికి హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా జీతాలు చెల్లించకపోవడంతో శనివారం కొంతమంది పంచాయతీ సిబ్బంది సర్పంచును కలుసుకున్నారు. జీతాలు ఇవ్వని కారణంగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు సర్పంచ్ కు వివరించారు. వారి విన్నపాన్ని అర్థం చేసుకున్న సర్పంచ్ అధికారులతో మాట్లాడి జీతాలు ఇప్పించేందుకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని మానేద్దాం

**విశాలాంధ్ర-పులివెందుల:** పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానేద్దామని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఫుడ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలు, రోగాలు తదితర అంశాలను వివరించడంతోపాటు ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ నజ్మా, అధ్యాపకుడు డాక్టర్ జాకీర్ భాష, పిడి డాక్టర్ రాజశేఖర్, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

### రహదారుల పనుల్లో జరిగిన అవినీతిపై

## విచారణ చేయాలి:సిపిఐ

**విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం :** మండలంలోని పరిధిలోనే జాతీయ రహదారులు ఎన్హెచ్67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవే లలో అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులను నిధుల నుంచి తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలంలోని జాతీయ రహదారులు అయిన ఎన్హెచ్67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవే లకు రేకలకుంట, మల్లెపల్లి, ముడమల గ్రామపంచాయతీ లలోని రెవెన్యూ భూముల కేటాయింపులో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయని దీనిపైన అనేకసార్లు రెవెన్యూ అధికారులకు జిల్లా అధికారులకు వివిధ పత్రికల రూపంలో తెలియజేసిన కూడా ఫలితం లేదని ఆయన ఆరోపించారు. జాతీయ రహదారికి సంబంధం లేని సర్వే నెంబర్లను కూడా రహదారులలో జాతీయ రహదారిలో కోల్పోయినట్లు నష్టపరిహారం ఇప్పించన ఘనత రెవెన్యూ అధికారులకు చెందుతుం దన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఈ భూములపై విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ నాగేంద్ర ప్రదీప్ పాల్గొన్నారు.

### హంద్రీ-నీవాకు నీటిని విడుదల చేసిన సీఎం: మేదర రవికుమార్

**విశాలాంధ్ర-వేంపల్లి:** నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ లో మోటార్లు ఆన్ చేసి హంద్రీ-నీవా ద్వారా రాయలసీమ కు కృష్ణా నీటిని రైతులతో కలిసి విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎత్తిపోతల వద్ద రైతులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం జలహారతి ఇచ్చారని గిరిజనకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్, తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1978 నుంచి ప్రజల కోసం నిలబడిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాయలసీమ ప్రజలకు.ఇచ్చిన మాట ప్రకారం, హంద్రీ-నీవాకు నీటిని విడుదలచేసి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, ఏడాదిలో ఒక ప్రాజెక్ట్ కోసం రూ.3,890 కోట్లు ఖర్చు చేశారని వంద రోజుల్లో లక్ష్యాన్ని పెట్టుకుని, హంద్రీ-నీవా సుజల స్రవంతి ఫేజ్ 1, 2 ప్రాజెక్టు పనులు చేసి, నిరూపించి చెప్పిన విధంగా నీరు విడుదల చేశారని రైతులకు అండగా నిలవటానికి నాడు వ్యవసాయ యాంత్రీకరణ పథకం పెట్టి,సబ్సిడీ పై యంత్రాలు, రైతురథం పేరిట ట్రాక్టర్లు అందించిన చరిత్ర చంద్రబాబు దని ఇప్పుడు టెక్నాలజీ ద్వారా వ్యవసాయంలో డ్రోన్ సేవలు వినియోగించు కోవటానికి,రైతుల కు సహాయ పడుతున్నారని కూటమి ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది. ఆయన అన్నారు

## చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

**విశాలాంధ్ర-చెన్నూరు** : సమాజంలో నూతన ఒరవడులు రీత్యా చెడు అలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా దూరంగా ఉండాలని ఏఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని రామనపల్లె గ్రామంలో విద్యార్థులతో సీఐ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన పెంచుకోవాలని చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉండాలని తమ గ్రామాల్లో ఏవైనా అసాంఘీక కార్యక్రమాలు జరిగినట్లయితే పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీ వర్కర్స్ యూనియన్ శాఖా కార్యదర్శి ఎన్నిక

**విశాలాంధ్ర - పీలేరు** : బజారు హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా కార్యదర్శిగా పి.వి.రమణ ,సహాయ కార్యదర్శి మురళి, కోశాధికారి గా దాము ఎన్నికైనట్లు సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు.శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా మహాసభ జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల పక్షాన కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఐ పోరాడుతోందని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజా, కార్మిక, వ్యతిరేకిత కూడకట్టుకున్నదని ఆరోపించారు.పీలేరు పట్టణంలో మదనపల్లి రోడ్డు, చిత్తూరు రోడ్డులో జరుగుతున్న ఫ్లై ఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.హమాలీ కార్మికులకు ఈయస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇళ్ళు లేని హమాలీలకు ఇతర కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జూలై 27వ తేదీన పీలేరు నియోజకవర్గ మహసభలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మేలు చేయడంతోనే ప్రజల వద్దకు

### గ్రామాల్లో టీడీపీ తొలి అడుగు -అండగా నిలవాలని ప్రజలకు భూపేష్ వినతి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల** : మండల పరిధిలోని పెద్దనపాడు, తుమ్మలపల్లె, వలసపల్లె గ్రామాలలో శనివారం తెదేపా నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఎన్డీఏ కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూపేష్ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఇతరత్రా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువనేత పర్యటనలో కుశల ప్రశ్నలు, ఆత్మీయ పలకరింపు, పరామర్శలు చోటుచేసుకున్నాయి. అంతకుముందు నాయకులకు కూటమి శ్రేణుల నుంచి ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని రీతిలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికై సంక్షేమ పథకాలను సూపర్‌సిక్స్ పేరుతో అమలు చేస్తోందని గుర్తుచేశారు. తద్వారానే తాము ప్రజల వద్దకు నేరుగా వెళ్లి చేసిన మేలులను చెప్పుకోగలుగుతున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పింఛన్లను అమలు చేస్తున్నామని వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15వేలు చొప్పున నెలకు రూ.3వేల కోట్లు కేటాయిస్తున్నామని..ఇలా ఐదేళ్లలో రూ.1.8లక్షల కోట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జగన్ ఒకరికే ఇస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం కూటమి ప్రభుత్వం ఇస్తోందన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయడం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. మత్స్యకార భరోసా కింద రూ.20వేలు అందిస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కేంద్ర ప్రభుత్వంతోకలిసి రైతు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ రూ.20వేలు ఇవ్వనున్నట్లు భూపేష్ వివరించారు. రాష్ట్రంలో ఏ గడపకు వెళ్లినా మంచి గౌరవం, ఆశీర్వాదం లభిస్తోందన్నారు. నాయకులను పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. అల్పాహారం, తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే నైపుణ్యతగల యువతను చేద్దాం

### వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు

**విశాలాంధ్ర-కడప వెవీయూ** : సమాజంలోని సమస్యలు పరిష్కారించే వినూత్న ఆలోచన శైలిని విద్యార్థులు అందుకునేలా కళాశాలలో తయారు కావాలని ఆ దిశగా మనందరం ప్రయత్నిద్దాం అంటూ యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించారు. డిగ్రీ, బి.ఎడ్., బి.పి.ఎడ్. లా విద్యా సంస్థలకు అఫిలియేషన్ ప్రాసెస్ మొదలు పెట్టె ముందు ఆయా విద్యా సంస్థల యజమానులు, ప్రధానాచార్యులతో శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని శ్రీ అన్నమాచార్య సెనెట్ హాల్లో ఉప కులపతి సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం ద్వారా ఇష్టమైన కోర్సుని ఎంపిక చేసే అవకాశాలు ఉన్న నేటి తరుణంలో విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించే వాటిని డిగ్రీలో అందుబాటులోకి తేవాలన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా విద్యలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఉదహరించారు.విద్యా సంస్థల యజమానులు ప్రధానాచార్యులు నిజాయతీతో పనిచేయాలని, మంచి విద్యను విద్యార్థులకు అందించి మంచి యువతను దేశానికి అందించాలని, జాబ్ సీకర్స్‌ని కాకుండా జాబ్ ప్రొవైడర్స్ ని తయారు చేయాలనీ సూచించారు. కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య కె. రఘు బాబు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో

## "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" కార్యక్రమం

**విశాలాంధ్ర -యర్రగుంట్ల** : స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా యర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో మూడో శనివారం "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ శేష ఫణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి చాలా భారీ నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించబడిందని అందరూ కలసికట్టుగా భాగస్వాములై ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలి అని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ అధికారులతో పాటు ప్రతి షాప్‌కి వెళ్లి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయం/ వాడకం చేసినవారిపై రూ. 500 నుంచి 5000 వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది వార్డ్ శానిటేషన్, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దేవదాయ శాఖ భూమిపై విచారణ

**విశాలాంధ్ర- రామసముద్రం:** జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు దేవదాయశాక భూమిని విచారణ చేపడుతున్నట్లు జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని ఆర్ నడింపల్లి పంచాయతీ బలసముద్రం సమీపంలో వెలసి ఉన్న వాలీశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన దేవదాయ శాఖ భూమి సుమారు 124 ఎకరాలు ఉండగా, అందులో ఇదివరకే 49 ఎకరాలు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో వేలం పాట ద్వారా కౌలుకు పాట పాడిన బలసముద్రం గ్రామానికి చెందిన భారతి, భవాని వ్యవసాయం చేసుకునేందుకు భూమిని, స్వాధీనపరచలేదని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు .ఈ బహిరంగ వేలం పాట జరిగిన భూముల్లో వాలీశ్వర స్వామి ప్రధాన అర్చకుడు మరికొందరు నివాస గృహాలు నిర్మించుకున్నారు. 49 ఎకరాల బహిరంగ వేలంపాటలో పదిమంది నివాస గ్రుహాలు నిర్మించుకున్న సందర్భంగా ప్రస్తుత వేలంపాటిదారులకు ఆ భూములను ఇళ్లను ఖాళీ చేయమని దేవాదాయ శాఖ నోటీసులు ఇప్పటికే జారీ చేయగా, ఈ విషయంపై ఆలయ ప్రధాన దీక్షితులు లోకనాథస్వామి హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ హైకోర్టులో పెండింగ్లో ఉన్న భూమిని వదిలి మిగతా 75 ఎకరాలు రెవిన్యూ శాఖ అధికారుల సహకారంతో రోవర్తో సర్వే చేయించి బహిరంగ వేలంపాట పెడతామన్నారు. ఈ విషయంపై ఆర్ నడుంపల్లి గ్రామస్తులు గతంలో జరిగిన వేలంపాట కూడా మా దృష్టికి రాలేదని కొంతమందికి మాత్రమే తెలియజేసి వేలంపాట పాడారని ఆ వేలంపాటను కూడా రద్దుచేసి మొత్తం ఆలయ భూమి అయిన 124 ఎకరాలకు ఒకేసారి మండలంలో అందరికీ తెలిసేలా బహిరంగ ప్రకటన ఇచ్చి ఆలయ భూములు వేలంపాట నిర్వహించాలని కోరారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెలతామని తెలిపారు.తర్వాత కూడా వేలంపాటకు గ్రామస్తులు సహకరించక పోతే దేవాదాయశాఖ భూమిని నేపియర్ గడ్డిని పెంచడానికి, లేదా సోలార్ ప్రాజెక్ట్ కు లీజ్ కు ఇవ్వడం జరుగుతుందనిపేర్కొన్నారు.ఈ విచారణలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశికుమార్,ఇఓ రమణ, అకౌంటెంట్ బాలా అంకన్న, విఆర్ఓ సాయి, సచివాలయం సర్వేయర్ తేజ, విఆర్ఏ నారాయణస్వామి రైతులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి

**విశాలాంధ్ర-చెన్నూరు** : గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామస్తులు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో కిరణ్ మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం రామనపల్లెలో చెన్నూరులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వీధుల్లో చెత్త వేస్తే వాటి వలన మన ఆరోగ్యాలే దెబ్బతింటాయని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని వాటి వలన కలిగే నష్టాలను ఆయన వివరించారు. ప్లాస్టిక్ వలన ప్రాణహాని ఉందని ప్లాస్టిక్ వద్దు గుడ్డ సంచులు ముద్దు అని ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని ప్రజలకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంఈవో గంగిరెడ్డి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.రెడ్డీ సాహెబ్ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-మదనపల్లె:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎస్.రెడ్డి సాహెబ్ నిర్విరామ కృషి చేస్తున్నారని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. పట్టణంలోని దొంతి వీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రెడ్డి సాహెబ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువా, గజమాలలతో ఆయనను ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనా కుమారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనే తన ఊపిరిగా భావించి పార్టీ అభ్యున్నతి కోసం ఎస్.రెడ్డి సాహెబ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ అధిష్టానం వద్ద తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీనా కుమారి, మహమ్మద్ షరీఫ్, ఖాదర్ బాషా, ముబారక్ ఖాన్, మహమ్మద్ రఫీ, ఈశ్వరమ్మ, శరత్ కుమార్ రెడ్డి, రవీంద్ర, మహబూబ్ పీర్, నాగరాజ, పాలేటి, మహమ్మద్ అలీ, బక్షు, ఖాసిం వలి, వసంతమ్మ, సోను, సయ్యద్, సాదిక్, సుహేల్, సాజిద్, యూనుస్, సాయి, చంద్ర, రాజు మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బుద్ధుని నాటకం

**విశాలాంధ్ర-మదనపల్లె:** భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సౌజన్యంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి సమర్పణలో శుక్రవారం రాత్రి 12 గంటల దాకా సాగిన "బుద్ధునితో నా ప్రయాణం - డాక్టర్ అంబేడ్కర్" నాటిక అమితంగా ప్రేక్షకుల్ని ఆక్కట్టుమున్నది. ఆధ్యాంతం బుద్ధుని బోధనలు, త్రి శరణాలతో సభాప్రాంగణం పరిమలించింది. "బుద్ధునితో నా ప్రయాణం" అనే నాటకం యొక్క 18వ ప్రదర్శన మదనపల్లె పట్టణంలోని సిఎస్ఐ జెసియం కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం రాత్రి విజయవంతంగా జరిగింది.

## పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే ఏపీ ఎడారే: తులసిరెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లి:** కృష్ణానదికి ఎగువ రాష్ట్రమైన తెలంగాణా కృష్ణా నది మీద అక్రమంగా నిర్మిస్తున్న పాలమూరు రంగా రెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలు పూర్తి అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎడారి అవుతుందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్‌లో 817.50 అడుగుల నుంచి ఏడాదికి 90 టీఎంసీలు ఎత్తి పోసే విధంగా పాలమూరు రంగా రెడ్డి,30 టీఎం సీలు ఎత్తి పోసే విధంగా డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను తెలంగాణా రాష్ట్రం నిర్మిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులు అక్రమ ప్రాజెక్టులు. బచా వత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ల ద్వారా నీటి కేటాయింపులు లేవ న్నారు. కేంద్ర జల సంఘం,కృష్ణా బోర్డు,అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేవని విభజన చట్టంలో వీటి ప్రస్తావనే లేదన్నారు. .కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో ఈ ప్రాజెక్టులు అనుమతులు లేని ప్రాజెక్టుల జాబితాలో ఉన్నాయని అయినా తెలంగాణా ప్రభుత్వం దౌర్జన్యంగా నిర్మిస్తోందన్నారు. పై రెండు ప్రాజెక్టులు పూర్తి అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా నది మీద నిర్మిస్తున్న, నిర్మించిన తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, వెలిగొండ, నాగార్జున సాగర్, కృష్ణా డెల్టాకు నీరు అందక 50 లక్షల ఎకరాల సాగు భూమి బీడు భూమిగా మారు తుందని త్రాగు నీటికి కటకట ఏర్పడుతుంది.జల విద్యుత్ ఉత్పత్తికి నీరు లేక రాష్ట్రం అంధకార రాష్ట్రం అవుతుం దన్నారు. పరిశ్రమలకు నీరు లేక వున్న పరిశ్రమలు మూత పడుతాయని, కొత్త పరిశ్రమలు రావన్నారు. ఇంత ప్రమా దం ముంచుకు వస్తూ ఉంటే సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తి నట్లు ఉండడం శోచనీయమన్నారు. రోమ్ నగరం తగలబడి పోతూ ఉంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చు న్నట్టుంది వీరి వైఖరి అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ అక్రమ ప్రాజెక్టులను అడ్డు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రం థార్ ఎడారి అవుతుందని, చంద్ర బాబు, జగన్ రాష్ట్ర ద్రోహులు,చరిత్ర హీనులవుతారన్నారు.కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని అమరావతి లేదా విజయ వాడలో కాకుండా శ్రీశైలం రిజర్వాయర్ కు సమీపంలో శ్రీశైలంలో గానీ కర్నూలులో గానీ ఏర్పాటు చేయాలని తులసి రెడ్డి సూచించారు.

## జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

**విశాలాంధ్ర-రాజంపేట :** జీవకోటిమనుగడకు మొక్కలే ఆధారమని శ్రీ చైతన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆకేపాటి సుధాకర్ రెడ్డి, బాలాజీలు తెలియజేశారు. శనివారం భువనగిరి పల్లె ఆర్చి వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ బాలాజీ ఆధ్వర్యంలో " గ్రీన్ ఇండియా మిషన్ " స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను భాగస్వామ్యులను చేసి ఉపాధ్యాయులు పచ్చని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ రోడ్డు లోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి, భువనగిరి పల్లి ఆర్చి వద్ద గల శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ బాలాజీలు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యానికి మొక్కలే ఆధారమని, కార్బన్ డయాక్సైడ్‌ను స్వీకరించి జీవకోటి మనుగడకు ఆధారమైన ప్రాణ వాయువును అందించేది కేవలం మొక్కలేనని తెలిపారు. వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మదన్ మోహన్, డీన్ జగన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**విశాలాంధ్ర-సుండుపల్లె :** సుండుపల్లి- రాయచోటి రోడ్డు మార్గంలోని అనుంపల్లి వద్ద నిన్న పడిన వర్షం కారణంగా శ్రీ చైతన్య పాఠశాల బస్సు రోడ్డు ప్రక్కకు ఒరిగినది. ప్రమాద సమయంలో బస్సులో 52 మంది విద్యార్థులు ఉన్నట్లు బస్సు డ్రైవర్ తెలిపారు. ఈ ఘటనలో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో కళాశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

### అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదాన వేడుకలు

## ప్రత్యేక అతిథిగా డాక్టర్ పసుపులేటి శంకర్

**విశాలాంధ్ర -నందలూరు :** అమెరికన్ విస్ డమ్ పీస్ విశ్వవిద్యాలయం ఈనెల 27 వ తేదీ న వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన వారికి గౌరవ డాక్టరేట్, జీవిత సాఫల్య పురస్కారాలు అందజేసే కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్‌ను ఆహ్వానించింది. ఈ సందర్భంగా పసుపులేటి శివశంకర్ శనివారం మాట్లాడుతూ పాండిచ్చేరి లోని హెూటల్ అతిథి లో జరిగే ఈ కార్యక్రమము లో అమెరికన్ విస్ డమ్ పీస్ విశ్వవిద్యాలయానికి చెందిన పుస్తక ఆవిష్కరణ, విభిన్న రంగాలలో ప్రతిభ కల వ్యక్తులకు గౌరవ డాక్టరేట్ పురస్కారాల ప్రధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాండిచ్చేరి శాసనసభ స్పీకర్ ఎమ్ఎల్ఏ ఎంబలం సెల్వం, 5 సార్లు గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించిన డాక్టర్ కరాటే శ్రీనాథ్,పాండిచ్చేరి నమ్మాళ్వార్ న్యాచురల్ ఫార్మర్స్ అసోసియేషన్ కో ప్రెసిడెంట్ రాజా వేణుగోపాల్, పాండిచ్చేరి ఠాగూర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన రేఖా రాజా, దేవి ప్రియ,నారాయణ స్వామి, విమల, విఘ్నేశ్వరన్, షణ్ముగ ప్రియ పాల్గొంటారన్నారు.

## శ్రీకాంత్ రెడ్డిని కలసిన నూతన వైస్ ఎంపిపి

**విశాలాంధ్ర-సంబేపల్లె:** వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని సంబేపల్లె మండల నూతన వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైస్ ఎంపిపిగా తన నియామకానికి సహకరించినందుకు గడికోట శ్రీకాంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, వైఎస్ఆర్ సిపి నాయకులు వాసుదేవ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ద్వారక నాద రెడ్డి, అమర నాద రెడ్డి, యర్రపు రెడ్డి బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మీకర్ రెడ్డి, అనీల్ రెడ్డి, వీరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో కూటమి ప్రభుత్వం ఆనందం

### వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాక సురేష్

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెడుతున్నారని ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్ష్యతో పెట్టిన కేసు మిధున్ రెడ్డిని అరెస్ట్ చేస్తే ఆనందం పడతారో ఏమో కానీ...ఇది నిలబడే కేసు కాదు అని వైఎస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాక సురేష్ అన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. రాజంపేట ఎంపీ పివి మిధున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. కూటమి కుట్రలో భాగంగానే మిథున్ రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు. తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులు పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా నీరుగాడ్చాలని చూస్తున్న కూటమి సర్కారు ఇలాంటి తప్పుడు కేసులతో ఏ ఒక్క నాయకుడు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇది కేవలం చంద్రబాబు నాయుడు లోకేష్ రెడ్బుక్ రాజ్యాంగం భాగంగా వైసీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క సంక్షేమం కార్యక్రమంపైన దృష్టి పెట్టకుండా కేవలం తప్పుడు కేసులతో వైసీపి నాయకులను భయ బ్రాంతులకు గురిచేసి పబ్బం కడుక్కోవాలి అని చూస్తుందన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదురుకోలేక.చంద్రబాబునాయుడు తప్పుడు కేసులు పెట్టడం ప్రారంభించారన్నారు. ఇదే కాకుండా జగన్మోహన్ రెడ్డిని జనాలలో తిరగనీయకుండా చేయాలని కుట్రపూరిత ఆలోచనలు ఎన్నో చేస్తున్నారన్నారు. వీటన్నిటికీ జనాలు తప్పకుండా బుద్ధి చెబుతారు. భవిష్యత్తులో చట్టపరంగా ఎదుర్కొని తప్పుడు కేసులు పెట్టిన వారినికి శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపి నేతలు 40 డివిజన్ కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, నగర కార్యదర్శి రెడ్డి వరకుమార్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ.రాంగోపాల్ రెడ్డి

**విశాలాంధ్ర -లింగాల:** బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉద్యోగులు సమయపాలన పాటించాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఉపాధ్యాయుల హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులు సమయ పాలన పాటించాలని తెలిపారు. అలాగే విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే, స్కూల్‌లో రాజకీయాలు చేస్తే సహించేది లేదని,అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే వంటశాలను పరిశీలించి వండిన ఆహారాన్ని, కూరలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ.. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆయన తెలిపారు. వంటశాలలో కుళ్లిపోయిన కూరగాయలు ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా కూరగాయలను సప్లై చేయాలని ఇదే సమస్య పునరావత్తమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాఠశాలలో ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న వారికి పెండింగ్ లో వున్న జీతాలు చెల్లించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 25వ మహాసభలు బద్వేల్ పట్టణంలో జూలై 22, 23, 24వ తేదీలలో జరగనున్నట్లు మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య తెలిపారు. శనివారం స్థానిక పెన్నా నగర్‌లో సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు మద్దిలేటి అధ్యక్షతన జరిగిన సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ ఏరియా శాఖల నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతాయన్నారు. అందులో భాగంగా ఈనెల 22, 23 24 తారీకులలో బద్వేల్‌లో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధిపై గడిచిన మూడేళ్లలో పార్టీ నిర్మించిన కార్యక్రమాలను వాటి ఫలితాలను సమీక్షిస్తారన్నారు. జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంకై, గాలేరు నగరి హంద్రీనీవా నీటి ప్రాజెక్టుల ఆధునీకరణకు, పంట కాలువ నిర్మాణంపై, జిల్లాలో నిరుద్యోగ నివారణకు పరిశ్రమల ఆవశ్యకతను, అందుకుగాను ప్రొద్దుటూరు ప్రాంతంలో దశాబ్దాల క్రితం మూతబడ్డ పాల కేంద్రం, కాటన్ మిల్లు వాటి స్థానాలలో మరొక పరిశ్రమ లేకపోవడం ఫలితంగా ఇక్కడి యువత వలసల బాట పట్టే పరిస్థితి దాపురించిందని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత తదితర వాటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు స్వీకారం చుడుతామన్నారు.బద్వేల్లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలు వేదిక కానున్నాయన్నారు. భూమిలేని పేదలు రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు యువత పెద్ద ఎత్తున కదిలి వచ్చి 22న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి.ఓబులేసు జి.ఈశ్వరయ్య, జగదీష్ కే.శివారెడ్డి రాష్ట్ర కేంద్రం నుండి హాజరవుతారని వారు తెలిపారు. ఈ సమితి సమావేశంలో సమితి సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్ మచ్చ శ్రీను, హరి, పీటర్, ప్రమీల సుజాత తదితరులు హాజరయ్యారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు,
చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం,
బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి,
కలకడ, కురబలకోట, ములకలచెరువు, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్,
తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్
వివరాలకు: 99855 89444